ప్రజలంతా సీఎం జగన్ వెంటే

అభివృద్ధి, సంక్షేమం నిరంతరం కొనసాగాలంటే జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. 31వ వార్డులో నిర్వహించిన ప్రచారంలో ప్రజలను కలుసుకుని ఓటు అభ్యర్థించారు. పగటి వేషగాళ్ల మాటలు నమ్మరాదని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి తెలిపారు. ప్రచారంలో అడుగడుగునా నేతలకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రచారం పార్టీ వర్గాల్లో జోష్ నింపింది.


సర్వమత ప్రార్థనలు చేస్తున్న హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలు


గొల్లలపాలెం ఆర్‌టీ క్లబ్ వద్ద యాదవులు బహూకరించిన గొర్రెపిల్లతో వాసుపల్లి గణేష్‌కుమార్

- 31వ వార్డులో ప్రచారం చేసిన ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్
- గొల్లలపాలెం ఆర్టీ క్లబ్ వద్ద గొర్రెపిల్లను బహూకరించిన యాదవులు

దాబాగార్డెన్స్ : అన్ని వర్గాల ప్రజలు సీఎం జగన్ వెంటే ఉన్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధి 31వ వార్డులో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే పలు సంస్థల సర్వేల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధిస్తుందని తెలిపాయన్నారు. ప్రచారంలో గొల్లలపాలెం ఆర్‌టీ క్లబ్ వద్ద పలువురు యాదవ కులస్తులు వాసుపల్లికి తలపాగా చుట్టి గొర్రెపిల్లను బహూకరించారు. మండల అధ్యక్షుడు దొడ్డి బాపూ ఆనంద్, జేసీఎస్ అధ్యక్షుడు రామానంద్ సంయుక్త ఆధ్వర్యంలో దాబాగార్డెన్స్ బాటా షోరూం ఎదురుగా లలితా కాలనీ నుంచి ప్రారంభమైన రోడ్‌షో ఒంటెలు, తీన్మార్ డప్పులు, తప్పెటగుళ్ల సందడి, డొలక్కుల మోత, నృత్యాలతో హోరుతో హోరెత్తింది. అల్లూరి విజ్ఞాన కేంద్రం, శెట్టిబలిజ సంఘం, గొల్లలపాలెం, ఆర్‌టీ క్లబ్, ఉమెన్స్ కాలేజీ రోడ్డు మీదుగా బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కూడలి వరకు సాగింది. అక్కడి నుంచి బొమ్మన వెనుక భాగం, యల్లమ్మ తోట, కనకలవీధి, సరస్వతీ పార్క్, మాధవ స్ట్రీట్, లక్ష్మీ స్ట్రీట్, ఆదాయపు పన్ను శాఖ కార్యాలయం రోడ్డు, శారదా స్ట్రీట్, భానుస్ట్రీట్, టూటౌన్ రోడ్డు, కృష్ణాగార్డెన్స్ రామాలయం వరకు సాగింది. ముందుగా సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బూడిద గుమ్మడి కాయలతో హారతులు పట్టారు. టెంకాయలు కొట్టి ప్రచార రథాన్ని ప్రారంభించారు. 25 అడుగుల గజమాలను నాయకులకు వేశారు.

ఎవరేమన్నారంటే..

రోడ్‌షోలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ నిరంతర ప్రజా సేవకుడు, పిలిస్తే పలికే నాయకుడు వాసుపల్లిని గెలిపించుకుని జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా అందజేయాలని విజ్ఞప్తి చేశారు. తన బాల్యం దాబాగార్డెన్స్‌లోనే గడిచిందని, ఈ ప్రాంతంలోనే చదువుకున్నానని చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చుకున్నారు. ఎన్నికలు వస్తున్న తరుణంలో పగటి వేషగాళ్లు వస్తున్నారని, వారి మాటలు నమ్మొద్దని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి తెలిపారు. కల్లబొల్లి మాటలతో ఇటు చంద్రబాబు.. అటు పవన్ కల్యాణ్, బీజేపీ నాయకులు వస్తున్నారన్నారు. ఎమ్మెల్యేగా వాసుపల్లిని, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించుకుని జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞత చాటుకుందామని మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిశీలకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ మాట్లాడుతూ నిత్యం ప్రజాదర్బార్‌లు నిర్వహించి సమస్యలు పరిష్కరించడంతో పాటు పలువురు పేదలు.. మంచాన పడిన పేషెంట్లు, వృద్ధులకు ఆర్థిక సాయం చేసే వాసుపల్లిని, విశాఖ వాసిగా.. స్టీల్‌ప్లాంట్‌తో పాటు విశాఖ సమస్యలు తెలిసిన వ్యక్తిగా ఎంపీ బొత్స ఝాన్సీని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వద్దాది మధుసూదనరావు, పార్టీ నాయకులు యల్లపు రఘురాం, కృపా జ్యోతి, బూత్ ఇన్‌చార్జిలు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


నాయకులకు 25 అడుగుల గజమాల వేస్తున్న కార్యకర్తలు


రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి

న్యాయవాదుల సంక్షేమానికి ప్రాధాన్యం


మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్

విశాఖ లీగల్ : న్యాయవాదుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం విశాఖ న్యాయవాదుల నూతన సంఘ పరిచయ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాన న్యాయమూర్తి గిరిధర్ మాట్లాడుతూ న్యాయవాదులు, న్యాయమూర్తులు న్యాయవ్యవస్థకు రెండు కళ్లుగా వివరించారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షులు బెవర సత్యనారాయణ మాట్లాడుతూ సమస్యలను తక్షణం పరిష్కరిస్తూ అందరికీ అవసరమైన మంచి సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రధాన కార్యదర్శి డి. నరేష్, సీనియర్ సభ్యుడు అప్పారావు, న్యాయమూర్తులు, న్యాయవాదులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సీనియర్ న్యాయవాది కేశ ప్రగడ వెంకట నరసింహమూర్తి, బార్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాసరావు, చింతపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు వాసుపల్లికి ఆహ్వానం

అల్లిపురం : ఈ నెల 14న జరగనున్న జిల్లాస్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కి వాసుపల్లి గణేష్‌కుమార్‌కు నిర్వాహకులు ఎం. శ్రీనివాస్, ఆనంద్‌కుమార్ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆశీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్ సమక్షంలో వాసుపల్లిని కలిసి సత్కరించారు. అనంతరం ఆదివారం ఏవీఎన్ కాలేజీ గ్రౌండ్‌లో జరగనున్న ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు.

క్లుప్తంగా

17న సీతారాముల కల్యాణ మహోత్సవం

మహారాణిపేట : మెయిన్‌రోడ్డులో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఈనెల 17 ఉదయం 9.35 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో అల్లు జగన్నాథరావు ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 216 చెల్లించిన వారి పేర్లు, గోత్రనామాలను కల్యాణంలో చదువుతారన్నారు. వారికి కల్యాణం లడ్డు, పులిహోర ప్రసాదం, తలంబ్రాలు అందజేస్తామని ఈవో తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటలకు దేవాలయంలో అన్న సమారాధన నిర్వహిస్తామన్నారు. భక్తులు పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

పీడియాట్రిక్స్ విభాగానికి పరికరాల వితరణ


డాక్టర్ అశోక్‌కుమార్‌కు వైద్య పరికరాలు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

మహారాణిపేట : కేజీహెచ్ పీడియాట్రిక్స్ విభాగం పూర్వ విద్యార్థులు డాక్టర్ సతీష్, డాక్టర్ శాశ్వత్, డాక్టర్ నితాస్ సంయుక్తంగా రూ. నాలుగు లక్షల విలువైన నియోనాటల్ సర్జికల్ వస్తువులు అందించారు. శుక్రవారం సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్‌కు పీడియాట్రిక్ విభాగాధిపతి డాక్టర్ బి.ఎస్.చక్రవర్తి సమక్షంలో వీటిని అందజేశారు. దాతలను సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్‌కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యవాణి, డాక్టర్ రత్నకుమారి, డాక్టర్ సత్యకుమారి, డాక్టర్ పద్మావతి, డాక్టర్ గిరిడొర, డీసీఎస్ఆర్ఎంవో డాక్టర్ లక్ష్మీ తులసీ, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమోహన్‌కు అభినందనల వెల్లువ


కృష్ణమోహన్‌ను సత్కరిస్తున్న న్యాయవాదులు

మహారాణిపేట : రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన విశాఖ నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది సిరిపురపు కృష్ణమోహన్‌ను శుక్రవారం పలువురు అభినందించారు. జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బీవీఆర్ మూర్తి, స్వామి, సాయి, అభిమానులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా డివిజనల్ స్పోర్ట్స్ ఫెస్టివల్

విశాఖ స్పోర్ట్స్: ఈకోర్‌స్టా వాల్తేర్ ఆధ్వర్యంలో జరుగుతున్న డివిజనల్ స్పోర్ట్స్ ఫెస్టివల్ ఉత్సాహంగా సాగుతోంది. ఈకోర్‌స్టా పరిధిలోని పలు డిపార్ట్‌మెంట్లకు చెందిన మెన్ 13 క్రీడాంశాల్లోనూ, వుమెన్ జట్లు 8 క్రీడాంశాల్లోనూ పోటీపడుతున్నాయి. వెయిట్‌లిఫ్టింగ్ 49 కేజీల వెయిట్ కేటగిరీలో ఎస్.లక్ష్మి, 49 కేజీల వెయిట్‌లో పి.నాగమణి, 55 కేజీల వెయిట్‌లో ఎ.పుణ్యవతి, 59 కేజీల వెయిట్‌లో కె.నీలవేణి, 64 కేజీల వెయిట్‌లో కె.శారద విజేతలుగా నిలిచారు. క్రికెట్ పోటీల్లో భాగంగా తొలి క్వార్టర్ ఫైనల్‌లో నిర్ణీత 20 ఓవర్లలో కనస్ట్రక్షన్ జట్టు ఏడు వికెట్లకు 110 పరుగులు చేయగా ఆఫీసర్స్ జట్టు రెండు వికెట్లు కోల్పోయి విజయలక్ష్యాన్నందుకుంది. మరో క్వార్టర్ ఫైనల్‌లో ఎలక్ట్రికల్ టీఆర్‌డీ విభాగం ఏడు వికెట్లకు 231 పరుగులు చేయగా.. ఎలక్ట్రికల్ జనరల్ విభాగం 59 పరుగులకే ఆలౌటైంది. మూడో క్వార్టర్ ఫైనల్‌లో కమర్షియల్ విభాగం మూడు వికెట్లకు 159 పరుగులు చేయగా.. మెడికల్ జట్టు 38 పరుగులకే ఆలౌటైంది. ఫుట్‌బాల్ తొలి సెమీస్‌లో ఆపరేటింగ్ విభాగం పెనాల్టీ షూటౌట్‌లో 4-0తో కమర్షియల్ విభాగంపైన, క్యారేజ్ వేగన్ విభాగం 1-0తో ఆర్పీఎఫ్‌పైన విజయం సాధించి ఫైనల్‌కు చేరుకున్నాయి.



వైఎస్సార్‌సీపీలో చేరికలు


ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన కార్యకర్తలు


పార్టీలో చేరిన 32వ వార్డు రెల్లి, వాడబలిజ కులస్తులతో వాసుపల్లి, అప్పన్న, బోణి దేవ


జానకిరామ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన అంబేడ్కర్ స్టాట్యూ సభ్యులు


వాసుపల్లికి మద్దతు ఇస్తున్న పాస్టర్లు

అల్లిపురం : వైఎస్సార్‌సీపీ 32వ వార్డు నాయకుడు సురపతి అప్పన్న ఆధ్వర్యంలో వంద మంది రెల్లి, వాడబలిజ కులస్తులు పార్టీలో చేరారు. వారికి వాసుపల్లి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు బోణి దేవ, ఎల్లాజీ, పండు నాగమణి, మహేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన 100 మంది జనసేన కార్యకర్తలు..

మహారాణిపేట: జీవీఎంసీ 37 వార్డుకు చెందిన సీ ఫుడ్ వర్తకం చేసే యువకులు వాసుపల్లి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్పొరేటర్ చెన్నా జానకిరామ్ అధ్యక్షతన మీసాల అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జనసేనపై నమ్మకం లేక పార్టీ వీడినట్లు మీసాల అశోక్‌కుమార్ తెలిపారు. చిన్న ఎల్లాజీ (చారి), ఉమ్మిడి చిన్నా, గరికిన యల్లాజి, టి.నూకరాజు, బొడ్డు అప్పారావు, బొడ్డు గాంధీ, వాసుపల్లి సింహాద్రి, వాసుపల్లి దాసు, వాసుపల్లి ధనరాజు, సురేష్ నూకరాజు పార్టీలో చేరారు. 37వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పోతు స్వామి తదితరులు పాల్గొన్నారు.

39, 41 వార్డుల నుంచి..

దాబాగార్డెన్స్ : జీవీఎంసీ 39వ వార్డు చిలకపేట శివాలయం ప్రాంతానికి చెందిన పలువురు స్థానికులు మండల అధ్యక్షురాలు కొల్లి సింహాచలం నేతృత్వంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి వాసుపల్లి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దూడ అరుణ, వాసుపల్లి యలమాజీ, చేపల నూకరత్నం, దేవి, కర్రి గుణవతి, పోలవరపు నూకరత్నం, ఎన్. లోవా, అరుణ తదితరులు పాల్గొన్నారు. జీవీఎంసీ 41వ వార్డు నుంచి జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి కోడిగుడ్ల శ్రీధర్ నేతృత్వంలో సెబాస్టియన్ కాలనీ అంబేడ్కర్ సేవా సంఘానికి చెందిన దళితులు పాలిక కిషోర్, పరశురామ్, అరసాడ మధు, జామి రాజేష్, అర్జున్, కండి లారెన్స్, యెజ్జల ప్రసన్న, కిలాడ అప్పారావు, జి. శ్యామ్, సుంకర రవి పార్టీలో చేరారు. కార్యక్రమంలో వేలంగిణిరావు పాల్గొన్నారు.

వాసుపల్లికి మద్దతుగా..

అల్లిపురం : వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌కు రోజురోజుకు మద్దతు పెరుగుతోంది. శుక్రవారం జీవీఎంసీ 37వ వార్డు కొత్తరెల్లివీధి, అంబేడ్కర్ స్టాచ్యూ అసోసియేషన్ ప్రతినిధులు వాసుపల్లికి తమ మద్దతు తెలిపారు. 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్, మీసాల అశోక్ సంయుక్త ఆధ్వర్యంలో 30 మంది అసోసియేషన్ సభ్యులు పార్టీలో చేరారు. అలాగే నియోజకవర్గంలో 30,35,36,37,38 వార్డుల నుంచి పలు క్రిస్టియన్ అసోసియేషన్లకు చెందిన పాస్టర్లు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముజీబ్‌ఖాన్ ఆధ్వర్యంలో కురుపాం మార్కెట్, ఓడవీధి, కోటవీధికి చెందిన జనసైనికులు వాసుపల్లి గణేష్‌కుమార్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఉంగరాల అప్పారావు, ధర్మవరపు వరంబాబు, సతీష్, మదన్, చిమ్మ శ్రీను, పోలవరపు కల్యాణ్, పితాని ఉదయసాయి తదితరులు ఉన్నారు.


పార్టీలో చేరిన 41వ వార్డు జనసేన యువకులు, దళితులు


పార్టీలో చేరిన చిలకపేట స్థానికులు

ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నేతల జోష్


ప్రచారంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న కొల్లి సింహాచలం


ప్రచారం చేస్తున్న కనకరెడ్డి, మహిళా కార్యకర్తలు


30వ వార్డులో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ అప్పలరత్నం


33వ వార్డులో ప్రచారం చేస్తున్న నీలకంఠం, ప్రసాద్, శ్రీహరిరెడ్డి


32వ వార్డులో ప్రచారం చేస్తున్న బోణి దేవ తదితరులు

జగదాంబ : చేసిన అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీకే ఓటు వేయాలని జీవీఎంసీ 39వ వార్డు ఇన్‌చార్జి కొల్లి సింహాచలం అన్నారు. శుక్రవారం కోటవీధి, ఫెర్రీరోడ్డు, కదిరి దానప్పవీధి, అంబుసారంగవీధి, థామ్సన్ స్ట్రీట్ తదితర ప్రాంతాల్లో వార్డు నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఎంపీగా బొత్స ఝాన్సీ లక్ష్మిని, ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ని గెలిపించుకుందామన్నారు. వార్డు నాయకులు పాల్గొన్నారు.

35వ వార్డులో..

జగదాంబ : జీవీఎంసీ 35వ వార్డు ఇన్‌చార్జి అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో మహిళా కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలకు బొట్టు పెట్టి ఎంపీగా బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యేగా వాసుపల్లిని గెలిపించుకోవాలని, జగనన్ననే మళ్లీ సీఎం చేసుకుందామని ప్రచారం చేశారు. పథకాలే వైఎస్సార్‌సీపీ ఆయుధాలన్నారు. దక్షిణలో వాసుపల్లి చేసిన అభివృద్ధిని అందరికీ వివరించారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి..

మహారాణిపేట : ప్రజలకు జగనన్న అందించిన సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీని గెలిపిస్తాయని జీవీఎంసీ 30వ వార్డు కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం అన్నారు. వార్డు పరిధిలోని కొత్తసాలిపేట, తాడి వీధి ప్రాంతాల్లో ఎంపీగా బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యేగా వాసుపల్లిని గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పెంటపల్లి సత్యనారాయణ, దశమంతుల చిన్ని, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

దాబాగార్డెన్స్ : వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌ని గెలిపించాలంటూ నేతలు ఉల్లాసంగా, ఉత్సాహంగా ప్రచారం చేశారు. జీవీఎంసీ 36వ వార్డులో కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్ శుక్రవారం రంగిరీజువీధిలో ప్రచారం చేశారు. వార్డు నాయకుడు మాసిపోగు రాజు స్థానికులు పాల్గొన్నారు.

29వ వార్డులో..

జీవీఎంసీ 29వ వార్డులోని కృష్ణానగర్, శ్రీరంగపురంలో మండల అధ్యక్షుడు పీతల వాసు ముమ్మరం ప్రచారం చేశారు. కనకల ఈశ్వర్, కోరాడ సురేష్, బెవర మహేష్, బుల్లెట్ రవి, అడపా శివ, తమ్మినేని శ్రీనివాస్, గుమ్మడి చంద్రమౌళి, రమణ, ఉరికిటి శివ, కనకల రాజు, డొప్ప సూరి, శ్రీను, తుపాకుల రమేష్, తాతారావు, వద్దాది శివ, కోరాడ సంతోష్, చిన్నారావు, సాయిబాబా, నందకిషోర్ పాల్గొన్నారు.

మత్స్యకార ప్రాంతాల్లో..

ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ అల్లిపల్లి ఎల్లాజీ శుక్రవారం మత్స్యకార ప్రాంతాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులతో పాటు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

32, 33 వార్డుల్లో..

అల్లిపురం : జీవీఎంసీ 32వ వార్డు నాయకుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బోణి దేవ ఆధ్వర్యంలో శుక్రవారం వార్డులో విస్తృత ప్రచారం చేశారు. ఎంపీగా బొత్సా ఝాన్సీని, ఎమ్మెల్యేగా వాసుపల్లిని గెలిపించాలని కోరారు.

33వ వార్డులో..

క్లస్టర్ ఇన్‌చార్జి కర్రి నీలకంఠం, సీనియర్ నాయకులు బొడ్డేటి ప్రసాద్ ఆధ్వర్యంలో మట్టా బాబురావువీధి, మూడు గుళ్లు, గొల్లవీధి, గోవింద్‌రోడ్డు, వెంకటేశ్వరమెట్ట, గౌరీవీధి, బంగారుమెట్ట, కంతంవారివీధి, నీలమ్మ వేపచెట్టు తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. పాల శ్రీహరిరెడ్డి, ఎల్లంకి చిన్నమ్మలు, కణితి బ్రహ్మం, కొడమంచిలి శ్రీను, పిల్లి శివ తదితరులు పాల్గొన్నారు.


36వ వార్డు రంగిరీజు వీధిలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్


29వ వార్డులో ప్రచారం చేస్తున్న మండల అధ్యక్షుడు పీతల వాసు


మత్స్యకార ప్రాంతంలో ప్రచారం చేస్తున్న అల్లిపల్లి ఎల్లాజీ

కనకమహాలక్ష్మికి క్షీరాభిషేక సేవ


క్షీరాభిషేక సేవలో కనకమహాలక్ష్మి

దాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మికి శుక్రవారం క్షీరాభిషేక సేవ నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ప్రత్యేక పూజ ప్రతి శుక్రవారం నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో పి. శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.500 చెల్లించిన యెడల పూజకు దంపతులు లేదా ఇద్దరిని అనుమతించనున్నట్టు చెప్పారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు 0891-2566514, 2711725 నంబర్లలో సంప్రదించవచ్చు. కార్యక్రమంలో ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు

విశాఖ విద్య : ఇంటర్ ఫలితాల్లో నారాయణ జూనియర్ కాలేజీ విద్యార్థులు సత్తా చాటారు. ప్రథమ ఇంటర్ బైపీసీ లో బి. సత్యవేణి 440 మార్కులకుగాను 435, ద్వితీయ స్థానంలో బి. కృష్ణవేణి, పూర్ణ కుమార్ చౌదరి 440 మార్కులకు గాను 432 మార్కులు, తృతీయ స్థానంలో నితిన్‌కుమార్ పాండే, పి. భావన 431 మార్కులు, సీనియర్ ఇంటర్‌లో వి. శ్రీ లిఖిత 1000 మార్కులకు గాను 985, ద్వితీయ స్థానంలో కె. శ్రీ శృతి 982, తృతీయ స్థానంలో ఎ. జోత్స్న 981 మార్కులు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

మాస్టర్‌మైండ్స్ విద్యార్థుల సత్తా..

దాబాగార్డెన్స్ : ఇంటర్ ఎంఈసీ పరీక్షల్లో మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు సత్తా చాటారని సంస్థ వైజాగ్ బ్రాంచ్ అడ్మిన్ ప్రిన్సిపాల్ సీహెచ్ అంజిరెడ్డి, బ్రాంచ్ అకడమిక్ ప్రిన్సిపాల్ సాయికృష్ణ తెలిపారు. జూనియర్ ఇంటర్లో కె. పూర్ణచంద్ 490, ఎస్. కావ్య స్వరూపిణి 487, బి. తేజ సూర్యసాయి 487, బి. రితిక్ 484, జి. సూర్య హర్ష 484, ఎల్. వర్షిణిదేవి 483, పి. హర్షిత 483, ఎస్. రేష్మ 483 మార్కులు సాధించారని చెప్పారు. సీనియర్ ఇంటర్‌లో సురాన నుపూర్ 981, కె. జ్యోత్స్న 976, ఆర్. దాస్ 975, పి. బిందుమాధవి 974, బి. శ్రీజ 972, కె. రోషిణి 972 మార్కులు సాధించారని తెలిపారు.

వృత్తి విద్యా కోర్సుల్లో..

దాబాగార్డెన్స్: వృత్తి విద్యా కోర్సుల్లో ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. జి. సంధ్య 985, పి. నీరజ 963, టి. త్రివేణి 955, సయ్యద్ ఖాదర్‌మునీషా 952, కె. ధరణి 951, ఎం. వెంకటలక్ష్మి 949, జి. జిగేషా 946, పి. హేమలత 944, బి. భవానీ 941, కె. రియా 941, ఎండీ సాదియా 940, యు. వైష్ణవి 937, బి. అనూష 932, వై. హేమశ్రీ 932, పి. రమ్యా 931, ఎ. పవిత్ర 930, సీహెచ్ రోజిలిన్ 929, పి. విమల కుమారి 927, పి. లావణ్య 924, జి. ఇందు 920, జి. ధరణి 919, కె. భవాని 918, వి. దేవి 917, టి. నీలిమ 916, టానియ కౌసర్ 916, ఐ. సుప్రజ 916, జి. ఝాన్సీ 914, టి. మౌనిక 913, ఆర్ కావ్య 910, యూ జ్యోత్స్న 907, ఎండీ రుబీ 906, జె. భార్గవి 902, ఐ. దీపిక 902, పి. పద్మ కనకమహాలక్ష్మి 901, కె. ఆరుద్రలక్ష్మి 900 మార్కులు సాధించారు.